Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(1), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# స్త్రీ అభ్యుదయ వాది కందుకూరి

డా. పెరుగుపల్లి బలరామ్

తెలుగు ఉపాధ్యాయులు

MPPS BC SIRIGIRIPADU

prabala.bk@gmail.com

cell - 9676636816

వ్యాస సంగ్రహం :

స్త్రీలు నేడు సమాజంలో ఇంత గౌరవాన్ని ఇంత సమాన భావనను కలిగి వున్నారంటే అది ముమ్మాటికీ ఎందరో మహానుభావుల కృషే. అలాంటి వారిలో ముందుగా ఎన్నదగ్గ వ్యక్తి, తానే ఒక శక్తి వారే కందుకూరి వీరేశలింగం. పూర్తి పురుషాధిక్య సమాజం నుంచి స్త్రీల అభ్యుదయానికి తన జీవితాన్ని త్యాగం చేసిన పరమ దార్శనికుడు. ఈ క్రమంలో ఎన్ని ఎత్తుపల్లాలను ఎదుర్కొన్నాడో, ఎన్ని అవమానాలను చవిచూశాడో చివరకు ఆయనకన్న కల నేడు ఈ విధమైన స్త్రీ సమూహాశక్తిగా మారి సమాజంలో సగభాగం తనదని గర్వంగా చెప్పుకో కల్గుతోంది. అలాంటి ఆ వ్యక్తి చేసిన స్త్రీ సంస్కరణలను గురించి క్లుప్తంగా తెలియజేయుటయే ఈ పత్ర ముఖ్యోద్దేశ్యం.


**కీలకపదాలు** :వరకట్నం, కన్యాశుల్కం, పుష్పవతి, నష్టజాతకురాలు,పేరంటం, కట్టుబాట్లు, అవధాని, శ్రీమంతం,మునసబు,గుగ్గిలం,పునర్వివావహం,పీఠాధిపతులు,ఛాదస్తం,వెలిపత్రి.

**ఉపోద్ఘాతం:** కందుకూరి వారేశలింగం పేరు వింటేనే తెలుగు సాహిత్య చరిత్రలోనూ, సమాజంలోనూ పెను మార్పులుకు నాంది పలికిన వ్యక్తిగా, తెలుగునాట ఎన్నో సంస్కరణలకు పురుడు పోసిన మహనీయునిగా ప్రజల గుర్తిస్తారు. స్త్రీలు మాత్రం వారి దాస్య సృంకలాలను తెంచి, వారి తలరాతలను మార్చిన విధాతగా నేటికీ స్మరిస్తారు. అలాంటి దార్శనికుని గురించి వారి త్యాగాలగురించి సంస్కరణల గురించి తెలిపే ప్రయత్నం.

**కందుకూరి స్త్రీ జనోద్ధరణ** : ఈ చిన్న వ్యాసంలో వీరేశలింగం స్త్రీలకోసం చేసిన కృషి పోరాటాలు అలాగే దురాచారాలపై ఆయన ధ్వజమెత్తిన తీరును తెలియిపరచడమైనది.

కందుకూరి వారి కాలంలో ఒక ఇంటి నుండి వినిపిస్తూ భార్య భర్తల సంభాషలివి.

**భార్య** : ఏమండీ అమ్మాయికి మూడేళ్ళు నిండాయి పెళ్ళి సంబంధాలు వెతకరేం.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(1), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**భర్త** : నేనూ ఆ పనిమీదనే వున్నా శంకర్రావుగారి అబ్బాయికి 30 ఏళ్ళు ఉంటాయి. పాతిక తులాల బంగారం పెడతామంటున్నారు. శ్రీ రంగంగారి అబ్బాయికి 40 ఏళ్ళు ఉంటాయి. వాళ్ళు 40 తులాల బంగారం పెడతామంటున్నారు. రామావధానికి 60 ఏళ్ళుంటాయి. భార్య చనిపోయింది. 70 తులాల బంగారం పెడతామంటున్నారు ఏ సంబంధం ఖాయం చేయమంటావు.

**భార్య** : 70 తులాల రామాధాని సంబంధమే ఖాయం చేయండి.

"**అష్టవర్షా భవేత్ కన్యా**" అని ఎనిమిది ఏళ్ళ లోపు వివాహంచేస్తే కన్యాదాన ఫలం దక్కుతుందని ఆనాటి విశ్వాసం. పెళ్ళి కాకుండా పుష్పావతి అయితే ఆ కుటుంబాన్ని వెలివేసేవాళ్ళు. ఈనాడు వరకట్నం అయితే ఆనాడు కన్యాశుల్కం ఏదైనా బాధితులు మాత్రం స్త్రీలే.

ముక్కు పచ్చలారని వయసులోనే అత్తవారింటికి అలవాటు పడాలని అత్తవారింటికి పంపేవారు. ఆ లేత వయసులోనే అత్త, ఆడపడుచుల ఆరళ్ళు భరించాల్సి వచ్చేది. వాళ్ళ ముందు కుర్చీలో కూర్చోకూడదు. వాళ్ళు నిలబడి ఉంటే అసలు కూర్చోకూడదు. వాళ్ళందరూ భోం చేసిన తరువాత భోజనం చేయాలి.

ముసలి భర్త బ్రతికి ఉండగానే పుష్పవతి అయితే పెద్ద పడుగలాగ నిర్వహించేవారు. వంశాకురాన్ని ఇవ్వటానికి అర్హత వచ్చినట్టే. నేటికీ ఆచారం కొనసాగుతూనే ఉంది.

పుష్పవతి కాకుండానే భర్త మరణిస్తే నష్టజాతకురాలని పుట్టింటి వాళ్ళు అత్తింటివాళ్ళు తిట్టిపోసే వారు. తనేంతప్పు చేస్తే వాళ్ళు తిట్టిపోస్తున్నారో అర్థంకాని పసి వయసు.

శిరోముండనం చేసి, తెల్లచీర నిచ్చి, జాకెట్టు వేసుకోకూడదంటూ, బొట్టూ, కాటుక, పూలు, గాజులు నిషిద్ధం. ఒంటిపూట భోజనం,చన్నీటి స్నానం,నేలపడక,తెల్లవారు జామున లేచి ఇంటి పనులన్నింటినీ పూర్తిచేసినా ఇంత కష్టాన్ని అనుభవిస్తున్నా ఉదయాన్నే వీరి ముఖం చూడడం దుశ్శకునంగా భావించే వారు. పెళ్ళిళ్ళు పేరంటాల వంచి శుభకార్యాలకు మాత్రం వీరికి ఆహ్వానం ఉండదు. ఆడుకునే వయసులోనే ఇన్ని కట్టుబాట్ల మధ్య బ్రతకాల్సి వచ్చేది. అవమానాలు చీత్కారాలు భరిస్తూ ఇంటెడు బండెడు చాకిరి చేసే జీతం,భత్తెం లేని నౌకర్లుగా మిగిలిపోయేవారు.

వితంతువని తెలిస్తే తలుపుకి బొట్టుపెట్టేవారు. చిన్నవయసులోనే వైధవ్యం వచ్చినంత మాత్రాన వయసు తెచ్చే అందం ఎక్కడికపోతుంది. వారికి మాత్రం కోరిక లుండవా అలాంటి వారిని గమనించి బయటినుంచి వచ్చిన వారో ఇంట్లోని వారో ఆ స్త్రీలని లొంగదీసుకునేవారు. కన్యాశుల్కం నాటకంలో గిరీశం బుచ్చెమ్మను లొంగదీసుకున్నట్లు తప్పు ఎవరు చేసినా శిక్షమాత్రం స్త్రీలకే.

సావిత్రిబాయిపూలే నిర్వహించిన ఆశ్రమానికి విధవలు బిడ్డల్ని కనడానికి వచ్చేవాళ్ళు. ఈనాటికి కాశీలోని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(1), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

విధవాశ్రమాలలో మగ్గిపోతున్న అబలలెందరో. అప్పుడే కందుకూరి స్త్రీ విద్య ఆవశ్యకతను గుర్తించారు. ఆలోచించే మనసులో మెదిలితే కారరూపం దాల్చాసిందే. ఆయన తత్త్వం అది. స్త్రీ విద్య ఆవశ్యకమును గూర్చి అనేక వ్యాసాలు వ్రాసి 'పురుషార్థ ప్రదాయినికి' పంపేవారు. ఆ తరువాత అందరికీ అర్థమయ్యే రీతిలో వచనంలో వ్రాసేవారు. ఈ ప్రచారం ఫలించి ఆయ హెడ్మాస్టరుగా ఉంటున్న ధవళేశ్వరంలోని ప్రజలు చందాలు వేసుకొని ఒక బాలికా పాఠశాలను స్థాపించారు. ఆ రోజులలో బాలికా పాఠశాల అంటే రాజమండ్రిలో వేశ్యల చదువు కూటమని అర్థమట. అటువంటి పరిస్థితులలో బాలికా పాఠశాల స్థాపనకై ప్రజలు ముందుకు వచ్చారంటే పంతులు ఎనలేని కృషే కారణం.

ఆయన ప్రియమిత్రులు సహచరుడు చల్లపల్లి బాపయ్య స్త్రీ పునర్వివావహంపై కృషి చేయమని పంతులుతో చెప్పారు. పంతులు వద్ద అధికారం, డబ్బు రెండూ లేవు. పైగా బక్కపలుచని శరీరం. కరడుగట్టిన ఛాందస వాదులతో ఎంతవరకు నెగ్గగలనా అని సందేహించారు కందుకూరి.

కానీ బాపయ్య పదే పదే ఈ ప్రస్తావన పంతలు వద్ద తెస్తూనే ఉన్నారు. చివరకు పంతులు ఒకరోజు బాపయ్యను అడిగారు. నీ అన్నలు విడిచిపెట్టినా, బంధువులు బాధపెట్టినా, నన్ను విడిచిపెట్టక చివరవరకు నాతోనే వుంటారుగా అని ? బాపయ్య అలాగే అన్నాడు. స్త్రీ పునర్వివావహంపై ఏ యే గ్రంథాలలో ఏమేమి వ్రాసి ఉన్నదో పరిశీలించటం మొదలుపెట్టారు. మనుస్మృతి, యాజ్ఞవల్క్య స్మృతి, పరాశరస్మృతి గ్రంథాలను పరిశీలించి తత్త్వబోధినిలోని వ్యాసం ఒకటి పురుషార్థ ప్రదాయినిలోని వ్యాసం ఒకటి వారికి ఉపయోగపడ్డాయి. ఈ గ్రంథాల సహాయంతో పంతులు తన తొలి వ్యాసం వ్రాశారు. ఈ విప్లవం ఒక యజ్ఞంలా సాగించడానికి సామినేనివారి హితసూచని తోడ్పడింది.

మొదటి సభ 1879 జూలై 7వ తేదీన రాజమండ్రిలోని విజయనగర మహారాజావారి బాలికా పాఠశాలలలో ఏర్పాటు చేశారు. ఆహ్వాన పత్రికలు వెళ్ళగానే వైదికవృత్తిలోని వాళ్ళు ధ్వజమెత్తారు. పూర్వాచార పరాయణులు కత్తులు నూరారు. ఆగష్టు 3న ప్రప్రథమ విజ్ఞాపన చదివారు.

1875లో విశాఖపట్టణంలో నివసిస్తున్న పరవస్తు వెంకట రంగాచార్యులు స్త్రీ పునర్వివాహాలు శాస్త్ర సమ్మతమని సమర్థిస్తూ చిన్న గ్రంథాన్ని వ్రాశారు. వీరేశలింగాన్ని సమర్థించేవాళ్ళ సంఖ్య పెరగటం వలన ఛాందసులు అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. అభ్యుదయ భావాలుకల శ్రీమంతులను సంప్రదించారు. అన్నదేవరపేట జమీందారు పైడా రామకృష్ణయ్య 30వేల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఆర్థిక సహాయం లభిస్తుందనగానే పంతులు విజృంభించారు. వితంతు కన్య దొరికితే తాము వివాహ మాడుతామని అనేకమంది కాలేజి విద్యార్థులు ముందుకొచ్చారు. లౌక్యులయిన బ్రాహ్మణులు 30 మంది దాక పెళ్ళిభోజనానికి వస్తామన్నారు సబ్‌జడ్జీలు డిస్ట్రిక్ట్ మునసబులు, న్యాయవాదులు చేయూత నిచ్చారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(1), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

పునర్వివావహ ప్రయత్నాలు ఆపటానికి విరూపాక్ష పీఠాధిపతులు రాజమండ్రిలో దిగారు. పంతులు ఆయన అకృత్యాలను వివేకవర్ధిని పత్రికలో బయటపెట్టారు. స్వామికి భిక్ష పుట్టలేదు. పైగా స్వామివారి ప్రతినిధి అద్దేపల్లి కృష్ణశాస్త్రి సభ ముగింపులో బహుజనులు అభిప్రాయ పడితే కొత్త నిబంధనలు చేసుకోవచ్చు ఆక్షేపణ లేదు అని ఒప్పుకొని తప్పుకున్నారు. ఈశ్వరచంద్ర విద్యాసాగరుడు, మహాదేవ రనడే వంటి వారితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి తన సందేహాలను తీర్చుకునేవారు వీరేశలింగం .

పంతులు 1881 డిసెంబరు 11వ తేదీన ఆంధ్ర దేశంలో మొదటి పునర్వివాహం జరిపించారు. ఈ వివాహం జరిపించడానికి పంతులు ఎన్నో అవరోధాలను ఎదుర్కోవలసి వచ్చింది. పెళ్ళికి కాగడాలను పట్టే చాకలివాళ్ళను, భజంత్రీలను ప్రతికక్షులు బెదిరించారు. వాళ్ళకు డబ్బు ఎక్కువ మొత్తంలో ఇచ్చి కుదిర్చారు. పెళ్లి చేయించాల్సిన పురోహితుడి భార్య గోదాట్లో దూకుతానని బెదిరించారు. పురోహితునికి 100 రూపాయలు సంభావన ఇస్తానని చెప్పి ఒప్పించారు. ఆరోజుల్లో సవర బంగారం ధర పది రూపాయలలోపు ఉండేది. వంట,నీళ్ళు కూర్చే బ్రాహ్మణులను కూడా వందేసి రూపాయలకు కుదిర్చారు. ప్రతినెల 7 రూపాయల జీతం ఇస్తానని వారికి సంవత్సరంపాటు ఉద్యోగానికి కుదుర్చుకున్నారు. పెళ్ళి సమయంలో అదనంగా 4 రూపాయలు ఇచ్చేట్లు మాట్లాడుకున్నారు. తన లక్ష్య సాధనకు పంతులు డబ్బులు విచ్చలవిడిగా వెదజల్లారు. పెళ్ళి సమయంలో హిందూ రక్షకభటులను కుదుర్చుకున్నారు. ఓర్పుతో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు. నేర్పుతో విజ్ఞతతో ఎన్నో ఆటంకాలను అధిగమించారు. ఉద్యమంలో వెంట ఉంటానని చెప్పిన బాపయ్యను, వారి సోదరులు గదిలోపెట్టి తాళం వేశారు. అద్దె ఇంట్లో ఉంటున్న న్యాపతి సుబ్బారావు ఇల్లు ఖాళీ చేయిస్తామని బెదిరించారు. వారు ఏమీ చేయలేని నిస్సహాయతతో పెళ్ళికి రాలేదు.

విధవను వివాహమాడటానికి వరుడు వస్తున్నాడంటే ఛాందసులు బండిని చుట్టుముట్టి ముష్టి ఘాతాలు కురిపించేవారు, రాళ్ళురువ్వే వారు ఒక్కోసారి వరుణ్ణి రహస్యంగా మండపానికి చేర్చడానికి వారం పట్టేది. ఇలా పాతికేళ్ళలో 55 పెళ్ళిళ్ళు చేయించారు. ఈ యజ్ఞానికి యువశక్తి అండగా నిలిచింది.

ఇంతటి ఈ మహా కార్యక్రమాలను పంతులు నడవడానికి తన అర్ధాంగి రాజ్యలక్ష్మి కూడా ఎంతగానో సహకారాలను అందించింది. 13వ ఏట కాపురానికి వచ్చిన దగ్గర నుండి పంతుల్ని కంటికి రెప్పలా కాపాడుకుంది. భర్తతోపాటు మూఢ నమ్మకాలకి వ్యతిరేకంగా నిలబడింది. వాళ్ళింట్లో అరటి చెట్టుకి కాండం మధ్యనుంచీ పువ్వు వచ్చింది. అశుభం అన్నారు. ఇవన్నీ మూఢ నమ్మకాలు, ఛాదస్తాలు అని కొట్టి పారేసింది. ఉద్యోగానికి పంతులు అమావాస్యనాడు బయలుదేరిపోతున్నా అదేమని అడగలేదు. పంతులు మొదటి విధవ వివాహం తలపెట్టినప్పుడు శంకరాచార్యులవారు వెలిపత్రి పంపుతారని పుకారువచ్చినా జంకలేదు, పుట్టింటివారు గోదాట్లో దూకుతామంటే, మా ఆయన చేస్తుంది శుభకార్యం దానికి అడ్డుపడటం దుర్మార్గం. ఆయనమాటే నాకు వేదం అని నిర్మొహమాటంగా చెప్పింది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(1), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

మొదటి వితంతువు వివాహితులపేర్లు గౌరమ్మ ,గోగులపాటి శ్రీరాములు వధువు గౌరమ్మను చూడటానికి పంతులు ఇంటికి జనాలు విరగబడ్డారు. ఇంటిచుట్టూ పోలీసు పహారా చెన్నపట్నం, బెంగుళూరు, బందరు, బళ్ళారి, గుంటూరు, బరంపురం, బొంబాయి, పూనా, సికింద్రాబాద్‌లలో జరిపించిన ప్రతి వివాహంలో రాజ్యలక్ష్మి గారు పంతులుగారి ప్రక్కన ఉన్నారు.

రాజ్యలక్ష్మి గారు వితంతు వివాహితులతో మీరు పెళ్ళయి అత్తవారింటికి కెళ్ళి అక్కడ మీరెలాగున్నారో మాకు తెలియాలంటే లేదా మీ కష్ట సుఖాలు పంచుకోవాలంటే మాకు జాబులు రాయెదా? అని వారిని చదువుకునేలా చేసేది. చెడుదారిన నడచిన అభాగ్యురాంద్రను అసహ్యించుకునేది కాదు. ఆదరించేది ఒక వితంతువు బిడ్డని కని పారిపోతే ఆబిడ్డను ప్రేమతో సాకింది. 1910వ సం॥ ఆగష్టు 11వ తేదీన ఆమె పరమపదించారు.

స్త్రీ జనోద్ధరణకు, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా తుది వరకు అలుపెరగని పోరాటం చేసి, నిబద్ధతగా జీవించారు. తన స్థిరచరాస్తులన్నింటిని వాటికోసమే ఖర్చుపెట్టారు.

**ఉపసంహారం** : ఈ విధంగా కందుకూరి వీరేశలింగంగారు,వారి ధర్మపత్ని రాజ్యలక్ష్మి వీరిరువురి త్యాగం మాటలలో చెప్పనలవి కానిది వారి జీవితాన్ని,ధనాన్ని,వారి సర్వస్వాన్ని స్త్రీ జనోద్ధరణకు అంకితంచేసిన పుణ్యమూర్తులు.సమాజం కోసం మరియు స్త్రీ ఉన్నతికోసం వారి కృషి అనన్యసామాన్యం మూఢవిస్వాసాలను ఖండించి సాంప్రదాయాల మాటున నతిగిపోతున్న స్త్రీ జాతిని ఉద్ధరించిన వీరు సదా స్మరణీయులు.

**ఆధారగ్రంథాలు** : –

1.కన్యాశుల్కం – కందుకూరి వీరేశలింగం

2.స్వీయచరిత్ర సంగ్రహం కందుకూరి వీరేశలింగం – కొడవటిగంటి కుటుంబరావు

3.సమగ్రాంధ్ర సాహిత్య చరిత్ర – ఆరుద్ర